**7.1.11** Annual report of the celebrations and commemorative events for the last five years.

# Report

## 2015-16

## Engineers' Day





బావి భారతం ఇంజనీర్లదే


## Republic Day








## 2017-18

## International Yoga Day








# International Womens' Day






## ఎస్ఆర్కే, విజయ ఇంజనీరింగ్ కళాశాలల్లో

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

విజయవాడ సిటీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యక్రమాలు, సభలు, సమావేశాలు నిర్వహించారు. ఎస్ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పోస్టర్ ప్రజెంటేషన్ (ఉమెన్ ఎచీవర్స్), పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (ఉమెన్స్ రోల్ ఇన్ టుడేస్ సొసైటీ), డిబేట్ (నిర్భయ చట్టం), కోట్ ఆఫ్ ద డేలలో పోటీ నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయలక్ష్మి బోయపాటి, శిల్ప బోయపాటి పాల్గొన్నారు. గౌరవ అతిథిగా విజయ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలత, ఎస్ఆర్కే ఇంజనీరింగ్ కాలేజ్ ఈసీ విభాగాధిపతి డాక్టర్ ఎస్.శ్రీగౌరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల విద్యావశ్యకత, పలు రంగాల్లో రాణిస్తున్న తీరు వివరించారు. కార్యక్రమ అనంతరం పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ పోస్టర్ ప్రజెంటేషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, డిబేట్ తదితర కార్యక్రమాలు అభిప్రాయాలు స్వేచ్ఛగా వ్యక్తం చేసే వేదికలుగా, ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు.



ఎస్ఆర్కేలో పోస్టర్ ప్రజెంటేషన్ ఇస్తున్న విద్యార్థిని

**విజయ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్‌లో...**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎనికేపాడు విజయ మహిళా ఇంజనీరింగ్ కాలేజ్‌లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పర్‌ఫార్మెన్స్ యేక్స్, క్రియేటివ్ అడ్వర్టయిజ్‌మెంట్, షార్ట్ ఫిల్మ్, విజయ ఐకాన్ పోటీలను నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.వెంకటనర్సయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్ పాల్గొని మహిళా దినోత్సవంపై మాట్లాడారు. విజయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలత మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా విజయను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కళాశాల సెక్రటరీ శ్రీకృష్ణ సతీమణి శిల్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు విజయ, శిల్ప బహుమతులు అందజేశారు.



విజయ ఇంజనీరింగ్ కాలేజీ వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు


**మాస్టర్ మైండ్స్‌లో..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం మాస్టర్ మైండ్స్ విద్యా సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రచయిత్రి తమ్మిన పరమాత్మ కార్పొరేటీకరణ వల్ల ప్రపంచంలో మహిళ శక్తి ఏమిటో తెలిసిందని వివరించారు. సంస్థ డైరెక్టర్ మట్టుపల్లి రాధ మహిళలు నేడు రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇలా ఎందరో మహిళలు అత్యంత ప్రతిభావంతులుగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ బ్రాంచ్ ఇన్‌చార్జి కె.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పి.సురేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## 2018-19

## International Yoga Day





## International Women's Day








Happy
INTERNATIONAL
WOMEN'S DAY
MARCH
PRESS FOR PROGRESS

# 2019-20

## Teachers' Day








# Engineers' Day











# Rashtriya Ekta Diwas







గన్నవరంలో పటేల్‌కు నివాళులర్పించి ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బాపులపాడులో పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జేవీవీ నాయకులు

వీరవల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

## పటేల్ యువతకు ఆదర్శం

- పలుచోట్ల ఉక్కుమనిషి జయంతి కార్యక్రమాలు

జాతీయ సమైక్యతను తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న ఎస్ఆర్‌కె ఇంజనీరింగ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**గన్నవరం, అక్టోబరు 31:** ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేటి యువతరానికి ఆదర్శనీయమని హెచ్‌ఎం జె.వి.డి.వి. ప్రసాద్ అన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో వల్లభభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐకమత్య ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పటేల్ తనదైన ముద్ర వేశారని చెప్పారు. దావాజీగూడెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 2కె రన్ నిర్వహించారు. హెచ్‌ఎం ఆర్.వి.ఆర్.రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గొల్లనపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పటేల్ విశిష్టతను వివరించారు. హెచ్‌ఎం కె.వి.ఎస్.జె.రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


**హనుమాన్‌జంక్షన్:** మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని జేవీవీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పటేల్ చిత్రపటానికి నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ సమైక్యత, సమగ్రత, భద్రతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. జేవీవీ మండల ప్రధాన కార్యదర్శి డి.భాస్కరరావు, యూటీఎఫ్ నేతలు బి.వి.నాయక్, ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, కానుమోలు, బాపులపాడు, వీరవల్లి హైస్కూల్స్ హెచ్‌ఎంలు ఎస్.బాదర్‌పాల్, కె.విజయ్, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వీరవల్లి (హనుమాన్‌జంక్షన్ రూరల్):** మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వీరవల్లి సచివాలయ ఆవరణలో పటేల్ చిత్రపటానికి కార్యదర్శి జవహర్‌లాల్, కోడెబోయిన బాబి, పీఏసీఎస్ అధ్యక్షుడు గూడపల్లి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలను కొనియాడారు. లంక జగన్మోహనరావు, రాయి శివపార్వతి, బి.ఆర్.పి.కమల, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

**ఎనికేపాడు (గుణదల):** భారతదేశ సమైక్యత ప్రధానం అన్న విషయాన్ని యువత గుర్తించాలని ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఏకాంబరం నాయుడు అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఎనికేపాడులోని ఎస్ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో దేశ సమైక్యత దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. సోదర భావం అలవర్చుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. దేశ సమైక్యతకు సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వ్యాసరచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి ABN Fri, 01 November 2019
https://epaper.andhrajyothy.com/c/45242790

## Samvidhan Diwas








# రాజ్యాంగం పట్ల బాధ్యత కలిగి ఉండాలి


విజయవాడ రూరల్, నవంబరు 26, (ప్రభ న్యూస్) : మండల పరిధిలోని ఎనికేపాడు గ్రామంలోని ఎస్ఆర్కె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేషనల్ కన్సస్టిట్యూషన్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ఏకాంబరం నాయుడు తెలిపారు. భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించుకొని 70వ సంవత్సరం సందర్భంగా నవంబరు 26 నుంచి ప్రతి భారత పౌరుడు పాటించాల్సిన, దేశం పట్ల కలిగి ఉండవలసిన ప్రాథమిక భాద్యతలపై పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాగం పట్ల ప్రతిపౌరుడు భాద్యత,గౌరవంగా నడుచుకోవాలని కోరారు. భారతదేశ పార్లమెంట్ ఆవరణలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని విక్షించేలా కళాశాల ప్రాగణంలో లైవ్ షో ను విద్యార్థులు తీలకించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫిసర్ జె.ఎస్ సుదీర్‌కుమార్, ఎ.ఓ బి. ప్రతప్, వివిధా విభాగాధిపతులు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ
Wed. 27 November 2019
https://epaper.prabhanews.com/c/46200265

## International Yoga Day












PRINCIPAL
SRK Institute of Technology
ENIKEPADU, VIJAYAWADA-521 108.

Coordinator